**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**
**Telangana State Committee**
M.B.Bhavan, H. No.1-1-60/2, RTC 'X' Roads, Hyderabad -20.
Ph. 040- 27665011 /12, Fax : 27665013, Email-cpimtelangana@gmail.com


తేది: 22. 07.2021

# గిరిజనులపై అటవీ అధికారుల దాడులు ఆపాలి
# పోడుపై ముఖ్యమంత్రి మాట నిలబెట్టుకోవాలి

తెలంగాణ రాష్ట్రంలో 2005కు ముందునుండే వేలాది గిరిజన కుటుంబాలు పోడు భూములను సేద్యం చేసుకుంటూ జీవిస్తున్నారు. ప్రతి జిల్లా తిరిగి తానే స్వయంగా గిరిజనుల పోడు భూముల సమస్యను పరిష్కరిస్తానని చెప్పిన ముఖ్యమంత్రి నేటికీ ఎలాంటి చర్య తీసుకోలేదు. పైగా పోడు చేసుకుంటున్న గిరిజనులపై అటవీ అధికారులు, పోలీసులు దాడులు చేస్తూ గిరిజనులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. తక్షణమే గిరిజనులపై ఈ దాడులను ఆపి, పోడు చేసుకుంటున్న గిరిజన కుటుంబాలకు అటవీ హక్కుల చట్టం క్రింది అన్ని హక్కులు కల్పించాలని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.

కామన్ మినిమమ్ ప్రోగ్రాం కమిటీలో ఉన్న సీపీఐ(ఎం) మరియు సీపీఐ, ఇతర వామపక్షాలు గిరిజనులకు అటవీ హక్కులు కల్పించాలని కేంద్రంలోని యూపీఏ-1ప్రభుత్వాన్ని గతంలో ఒత్తిడి తెచ్చాయి. దీనిలో భాగంగా దేశ వ్యాప్తంగా 2005 నాటికి పోడు భూములు సేద్యం చేసుకుంటున్న గిరిజనులందరికీ అట్టి భూములపై హక్కులు కల్పించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీనిలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో కేంద్రానికి తెలియపర్చిన ప్రకారం ఇంకా ఏడు లక్షల ఎకరాలకు సంబంధించిన గిరిజనులకు హక్కులు కల్పించాల్సి ఉంది. కానీ నేటికీ వారికి హక్కులు కల్పించకుండా తరచూ ఫారెస్ట్ అధికారులు గిరిజనులు సేద్యం చేసుకుంటున్న భూముల్లోని పంటలను నష్టపరిస్తూ , పోలీసులతో దాడులు, దౌర్జన్యం చేయిస్తూ వారి జీవనోపాధిని కొల్లగొడుతున్నారు. గిరిజనులను భయభ్రాంతులకు గురిచేస్తూ వారిని రాచిరంపాన పెడుతున్నారు. గత శాసనసభా ఎన్నికల ముందు తానే స్వయంగా జిల్లాలకు వెళ్ళి గిరిజన పోడు భూముల సమస్యలను ఎక్కడికక్కడే పరిష్కరిస్తామన్న ముఖ్యమంత్రి కేసీఆర్, 30 నెలలు దాటినా పోడు సమస్య పరిష్కారానికి పూనుకోలేదు. పైగా అటవీ అధికారులను ప్రోత్సహిస్తూ దాడులను ముమ్మరం చేయడం శోచనీయం.

ముఖ్యమంత్రి ఇప్పటికైనా స్పందించి పోడుపై తాను ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని, కేంద్రానికి చ్చిన రిపోర్టు ప్రకారం మిగిలిన ఏడు లక్షల ఎకరాల గిరిజనులకు అటవీహక్కులు కల్పించాలని, అటవీ అధికారులు, పోలీసులు గిరిజనులపై చేస్తున్న దాడులను తక్షణమే ఆపాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది.

**(తమ్మినేని వీరభద్రం)**
**రాష్ట్ర కార్యదర్శి**